# STUAP

# రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

## The State Teachers' Union, Andhra Pradesh

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3


డి.దేవరత్నం
గుంటూరు జిల్లా
99494 07437


## సి.పి.యస్.ఉద్యోగుల ఇన్ వ్యాలిడ్/ఫ్యామిలీ పెన్షన్‌పై వివరణ


షేక్ మహమ్మద్ రఫీ
గుంటూరు జిల్లా
9290794844


సమైక్య ఉపాధ్యాయుల ఉద్యమ ఫలితాల వలన అనారోగ్య కారణాలపై ఉద్యోగ విరమణ ఉద్యోగికి ఇన్‌వాలిడేషన్ పెన్షన్ / మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యుల యొక్క ఉపయోగార్ధం ఫ్యామిలీ పెన్షన్లు క్రింద తెలుపబడిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా సాధించుకోవడం జరిగింది.

1. జి.ఓ.యం.యస్.నెం: 62 ఫైనాన్స్, తేది.07-03-2014. (పదవీ విరమణ, రాజీనామా మరియు ఉద్యోగి మరణానంతరం సిపిఎస్ మొత్తము విత్‌డ్రా చేసుకునే పద్ధతులు)
2. జి.ఓ.యం.యస్.నెం: 121 ఫైనాన్స్, తేది.18-07-2017. (సిపిఎస్ ఉద్యోగులకు ఇన్‌వాలిడేషన్ పెన్షన్ & మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు ఉత్తర్వులు)
3. జి.ఓ.యం.యస్.నెం : 47 ఫైనాన్స్, తేది.20-04-2018. (ఇన్‌వాలిడేషన్ పెన్షన్ & మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరుపై సమగ్ర విధి విధానాలు)
4. డైరక్టర్ ఆఫ్ ట్రెజరీస్ & అకౌంట్స్, ఆం.ప్ర, అమరావతి, ఇబ్రహీం పట్నం వారి సర్కులర్ మెమో నెం. యఫ్ 2/3058/2013, తేది.01-08-2018. (ఇన్‌వాలిడేషన్ పెన్షన్ & మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపులో పాటించవలసిన ట్రెజరీ వారి సూచనలు)

**నియమ నిబంధనలు :**

1. ఉద్యోగి మరణించిన తదుపరి పెన్షన్ మంజూరు చేయు అధికారి అర్హతగల కుటుంబ సభ్యుల ఆర్జీ ప్రకారం తక్షణం పెన్షన్, గ్రాట్యుటీ ప్రతిపాదనలను అకౌంటెంట్ జనరల్, ఆం.ప్ర. వారికి పాత పెన్షన్, గ్రాట్యుటీ విధానంలోనే ప్రతిపాదనలు పంపుకొనవలెను.
2. అదే విధంగా 4వ తరగతి ఉద్యోగులు, పోలీస్ కానిస్టేబుల్స్, ఫారెస్ట్ గార్డ్స్ లాంటి క్రింది స్థాయి ఉద్యోగుల విషయంలో జిల్లా స్థాయిలో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్ వారికి, అమరావతి రాజధాని పరిధిలో పని చేస్తున్న వారికి రాష్ట్ర స్టేట్ ఆడిట్ కార్యాలయంలోని ఆడిట్ అధికారి గారికి విధిగా పంపుకొనాలి.
3. పెన్షన్, గ్రాట్యుటీ మంజూరు అయిన తదుపరి వెంటనే ఫారం నెం. 103 జి.డి.కి అవసరమైన అనుబంధ ధృవపత్రములు జతపరచి మరియు డైరక్టర్ ఆఫ్ ట్రెజరీస్ & అకౌంట్స్, ఆం.ప్ర, వారి సూచనలు మేరకు సంబంధిత అనెగ్జరు - 1,2,&3నందు సమాచారంను అర్హత గల సంబంధిత ఉద్యోగి ఫ్యామిలీ మెంబరు నమోదు పరచి డ్రాయింగ్ అధికారి వారి ద్వారా ఉద్యోగి మరణించిన తేది నాటికి వారి యొక్క ప్రాన్ ఖాతా నందు జమచేయబడిన మొత్తమును సంబంధిత ట్రెజరీ అధికారి యొక్క అకౌంటుకు బదిలీ అగు విధంగా సంబంధిత ట్రెజరీ అధికారికి ప్రతిపాదనలు విధిగా సమర్పించవలెను.
4. ప్రతిపాదనలపై సంబంధిత ట్రెజరీ అధికారి సి.ఆర్.ఎ. (సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజన్సీ) సిస్టమ్‌లో ఫ్యామిలీ పెన్షన్ ఆప్షన్‌లో సంబంధిత సమాచారం నింపి, ముఖ్యంగా ట్రెజరీ అధికారి యొక్క బ్యాంక్ అకౌంట్ వివరాలు నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి. అందులో ట్రెజరీ అధికారి యొక్క బ్యాంకు అకౌంటు వివరాలు ఇవ్వాలి. వెంటనే ఒక క్లెయిమ్ ఐ.డి.నెంబరు జనరేట్ అవుతుంది. ఈ ఐ.డి. నెంబరుపై ఖజానాధికారి ధృవీకరించి, ఫారం నెం : 103 జి.డి.ని ప్రింట్ తీసి అనెగ్జరు - 1,2,& 3లపై సంతకం చేసి, సంబంధిత ధృవపత్రాలను జతపరచి సి.ఆర్.ఎ., యన్.యస్.డి.యల్, ముంబయి వారికి రిజిష్టరు పోస్టు ద్వారా పంపవలెను.
5. సి.ఆర్.ఎ, ముంబయి వారు ట్రెజరీ అధికారి పంపించిన ప్రతిపాదనలను పరిశీలించి ఉద్యోగి లేదా మరణించిన ఉద్యోగి ఖాతాలోని జమ కాబడిన మొత్తము ట్రెజరీ అధికారి బ్యాంకు అకౌంటుకు తగు చర్యల నిమిత్తం బదిలీ చేస్తారు.
6. పై విధంగా బదిలీ చేయబడిన మొత్తాన్ని ట్రెజరీ అధికారి 0071-01-06 పద్దుకు చలానా ద్వారా సి.ఎఫ్.యం.యస్. విధానంలో జమచేసి సంబంధించిన సమాచారము యన్.పి.యస్. పోర్టల్ నందు నమోదు చేసి పెన్షన్ బట్వాడా నిమిత్తం జిల్లా ట్రెజరీ అధికారి వారికి పంపగా వారి ఆదేశానుసారం మాత్రమే పెన్షను చెల్లించాలి.
7. పై విధంగా సంబంధిత ట్రెజరీ అధికారి చేసిన ప్రతి విషయమును వారి కార్యాలయం నందు అనెగ్జరు-4లోని తెలుపబడిన 14 కాలముల నందు ఎప్పటికప్పుడు నింపి ధృవీకరించి వాచ్ రిజిష్టరు నిర్వహించవలెను.
8. అనారోగ్యకారణాలపై ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇన్‌వాలిడేషన్ పెన్షన్ లేదా చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షను కాని సి.పి.యస్ ప్రాన్ ఖాతాలో ఉన్న చందా మొత్తము ప్రభుత్వ ఖాతాకు (0071-01-06) పూర్తిగా జమ చేసిన తరువాత మాత్రమే పెన్షన్ చెల్లించబడుతుందని గమనించాలి.

**రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆం.ప్ర. గుంటూరు జిల్లా శాఖ వారి అభినందనలతో....**